# అకారణంగా దోబి కార్మికురాలి విధుల నుంచి తొలగించడం అన్యాయం:

### చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ శ్రీలక్ష్మి

సూర్యాపేట బ్యూరో మే 9 వార్త నిర్భయం

సూర్యాపేట: గత 23 సంవత్సరాలుగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో దోబి వృత్తి చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని అకారణంగా విధుల నుంచి తొలగించడంతో ఆమె కుటుంబం రోడ్డున పడిందని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కొత్త కొండ శ్రీలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఇందిరా పార్క్ లో విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మిషనరీ దోబి కాంట్రాక్ట్ ఫారుఖ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రావణ్, ఆర్ఎం జనార్దన్ లు జానకి పై నోటికి వచ్చినట్లు దుర్భాషాలాడుతూ ఆమెను విధుల నుంచి తొలగించడం అన్యాయం అన్నారు. రోగుల దుస్తులు, ఇతర రక్తపు మరకలు ఉన్న వస్త్రాలను ఉతికే జానకిని, ఎందుకు నన్ను తొలగించారని ఆమె అడగడంతో వ్యక్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వారు బూతులు తిడుతున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్, సూపరింటెండెంట్, ఆర్ఎంలు తమకు రాజకీయ అండ ఉందని తమను ఎవరు ఏం చేయలేరని, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకొమ్మని బెదిరింపులకు దిగితున్నారని ఆరోపించారు. తక్షణమే దోబి కార్మికురాలు అక్కినపల్లి జానకి ని విధుల్లోకి తీసుకోవాలని లేదంటే తమ కులస్తులు లక్షల్లో ప్రభుత్వ ఆసుపత్రులను ముట్టడి చేస్తామని




హెచ్చరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో దోబి కాంట్రాక్ట్ లను చాకలి కులస్తులకు మాత్రమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ గీత, మత్రిపల్లి స్వప్న, శ్రావణి, మత్రిపల్లి మల్సూర్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ



సూర్యాపేట బ్యూరో మే 9 వార్త నిర్భయం పెండ్లి రోజు,పుట్టిన రోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకాకుండా పేద ప్రజల మధ్య జరుపుకోవడం అభినంద నియమని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా కార్య వర్గ సభ్యులు సోమా ధనుంజయ్ జ్యోతి ల 39 వ పెండ్లి రోజు సందర్భంగా సుమారు 200 పేద ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా పేదరిక నిర్మూలన జరుగలేదు అన్నారు.ఎంతోమంది గ్రామాల నుండి వలస వచ్చి పట్టణాల్లో రోజు కూలీలు గా పని చేస్తూ కుటుంబాలను పోషించు కుంటున్నారు అని తెలిపారు.ఆర్థికంగా ఉన్న వారు తమ పెండ్లిరోజులు, పుట్టిన రోజులు ఆర్భాటంగా జరుపుకోకుండా పేద ప్రజలకు తమ వంతు ఏదో ఒక రూపం లో సహకారం అందించాలని తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితి స్వచ్ఛంద సంస్థ అట్టడుగు వర్గాన ఉన్న పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ముందుకు



సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి సేవాసమితి కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ , కలకోట నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్, వీరవెల్లి విజయ్, ప్రోగ్రామ్ కన్వీనర్ వెంపటి శబరినాథ్,సభ్యులు మిర్యాల రామమూర్తి ,సోమ ధనుంజయ్ జ్యోతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట వీరుడు బీమిరెడ్డి.

### నేటి తరం యువత బీమిరెడ్డి ని ఆదర్శంగా తీసుకోవాలి.

### వేలాది ఎకరాలు భూములు పంచిన చరిత్ర బీమిరెడ్డి ది. .

### తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట బ్యూరో మే 9 వార్త నిర్భయం

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు బిమిరెడ్డి నర్సింహ రెడ్డి అని ఆయన చేసిన సాయుధ పోరాట చరిత్ర మరువలేనిదన తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతశీగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ 60ఫీట్ల రోడ్డు లో భీమిరెడ్డి నర్సింహారెడ్డి 18 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి విలేకరులతో మాట్లాడారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి,భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారనీ కొనియాడారు. వేలాది ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర ఆయనకి దక్కిందన్నారు. ప్రజాక్షేత్రంలో మూడు సార్లు ఎంపీగా ,రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యలపై చట్టసభల్లో గొంతెత్తిన ధీశాలి అని గుర్తు చేశారు. ఆనాడు చాకలి ఐలమ్మ కు అండగా నిలిచి ఆమెను తెలంగాణ సాయుధ పోరాటానికి సన్నద్ధం చేసిన నాయకుడు అని చెప్పుకొచ్చారు. నేటి తరం యువత భీమిరెడ్డి నర్సింహారెడ్డి ని ఆదర్శంగా తీసుకుని రాజకీయాల్లో రాణించాలని సూచించారు. నల్లగొండ జిల్లా కరివిరాల కొత్తగూడెం లో పుట్టిన కమ్యూనిస్టు యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. సూర్యాపేట జిల్లాలో భీమిరెడ్డి



నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా ఒక ఎకరం స్థలం స్మారక భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ రాష్ట్ర కోశాధికారి పాల సైదులు, రాష్ట్ర రియల్ ఎస్టేట్ కార్యదర్శి అమరవాది శ్రావణ్, సూర్యాపేట రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ , జిల్లా గౌర అధ్యక్షుడు, దేవత్ కిషన్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, అయిత గాని మల్లయ్య గౌడ్, ఖమ్మం పార్టీ అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టేటి కిరణ్, నల్లకుంట అయోధ్య, గుణగంటి రాంబాబు, లింగారెడ్డి, సారగండ్ల కోటేష్, పాల్గొన్నారు.

# జడ్చర్లలో రైతుల ధర్నాకు మద్దతుగా నిలిచిన మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

### ప్రభుత్వం వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్

### రైతుల గోసను ప్రభుత్వం పట్టించుకోవడంలో విఫలం మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి విమర్శ...



జడ్చర్ల, మే 9 వార్త నిర్భయం

జడ్చర్ల పట్టణంలోని జాతీయ రహదారిపై కల్వకుర్తి రోడ్డు లో గంగపూర్ పత్తి మార్కెట్ ఎదుట మొక్కజోన్నలు కోనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి రైతులు చేపట్టిన ధర్నాకు మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి సంఘీభావం తెలిపారు. శనివారం జడ్చర్ల పర్యటనలో భాగంగా ఆయన నేరుగా ధర్నా వద్దకు చేరుకొని రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నెలలు గడుస్తున్నా మొక్క జోన్న కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోదాములు, స్టాక్ పాయింట్లు నిండిపోవడంతో ధాన్యాన్ని మార్కెట్ యార్డ్‌లో దిగుమతి చేసుకోవాలని రైతులు పట్టుబట్టారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. విషయం తెలుసుకున్న జిల్లా వ్యవసాయ అధికారి, జడ్చర్ల ఎంఆర్వో నర్సింగ్ రావు, రూరల్ సీఐ మహేష్, ఎస్సైలు మల్లేష్, జయప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్వాల్ రెడ్డి ధర్నా వద్దకు చేరుకొని రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.



అక్కడే ఉన్న మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ఎంఆర్వో నర్సింగ్ రావు, వ్యవసాయ అధికారితో మాట్లాడారు. "నెలలు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు ఎందుకు చేపట్టడం లేదు?" అని ప్రశ్నించారు. ధాన్యం దిగుమతి చేయడానికి స్థలం లేదని అధికారులు చెప్పడంతో మార్కెట్ చైర్మన్ భర్త అల్వాల్ రెడ్డికి, రైతులకు మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో రంగంలోకి దిగిన మాజీ మంత్రి, ఉన్న ఖాళీ స్థలంలోనే ధాన్యాన్ని దిగుమతి చేయాలని అధికారులను కోరారు. మార్కెట్ యార్డులో ధాన్యం దిగుమతి చేయాలని పట్టుబట్టడంతో అధికారులు అందుకు అంగీకరించారు. అనంతరం రైతులను నచ్చజెప్పిన మాజీ మంత్రి ధాన్యం దిగుమతికి సహకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతులను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైంది. రైతులు పంట పండించేందుకు మూడు నెలల సమయం పడితే ధాన్యం కొనుగోలు కోసం కూడా ప్రభుత్వం అంతే సమయం పడుతుందని మాజీ మంత్రి పేర్కొన్నారు. రైతుల గోస ప్రభుత్వానికి పట్టదా అంటూ ? లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వెంటనే స్పందించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేపట్టాలి. లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం" అని హెచ్చరించారు. రైతుల సమస్య పరిష్కారానికి తాను అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి స్పష్టం చేయడంతో రైతుల్లో కొంత ఊరట కనిపించింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, ఇంతియాజ్, రాంమోహన్, నాగిరెడ్డి, శ్రీశైలం యాదవ్, నరసింహ యాదవ్, కరాటే శ్రీను,మాజీ కౌన్సిలర్ జ్యోతి కృష్ణా రెడ్డి, ఉమాశంకర్ గౌడ్, పాల్గొన్నారు

# జడ్చర్ల పిఏసిఎస్ చైర్మన్ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

### రైతుల అంశంపై మాజీ ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు చేయడం దురదృష్టకరం

### గత పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలన్నీ బయటపెడతాం : ఎమ్మెల్యే





జడ్చర్ల, మే 09 వార్త నిర్భయం జడ్చర్ల మండలం బాదేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమంలో శనివారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకమండలి చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లకు ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. అయితే కొంతమంది నాయకులు స్వార్థ రాజకీయాల కోసం రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.జడ్చర్ల మార్కెట్‌లో మక్కల కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యేకు చెందిన వ్యక్తి పిఏసిఎస్ కార్యదర్శి యాదగిరి రాజకీయాలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. రైతుల వద్ద నుంచి మక్కలు కొనుగోలు చేయకుండా అడ్డంకులు సృష్టించి, రైతులను అవమానకరంగా మాట్లాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీనిపై ఆగ్రహించిన రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న మాజీ ఎమ్మెల్యే, ఆ ధర్నాలో కూర్చోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. అందుకే వెంటనే మార్కెట్లో విధులు నిర్వహిస్తున్న వ్యక్తిని సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు . జడ్చర్ల ప్రజలు అభివృద్ధి, ప్రజాసేవ కోసం కాంగ్రెస్ పార్టీకి ఆశీర్వాదం అందించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గతంలో జరిగిన అవినీతి, అక్రమాలు, కుంభకోణాలపై పూర్తి వివరాలతో త్వరలోనే ప్రజల ముందుకు వస్తామని హెచ్చరించారు. "రైతుల గౌరవాన్ని దెబ్బతీసే వారిని ప్రజలు క్షమించరు. రైతు ప్రయోజనాల పరిరక్షణే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# పండించిన మొక్కజొన్న పంట అగ్గిపాలు చేసిన దుండగులు ఎవరు

చిన్నంబావి మే 09, వార్త నిర్భయం.



చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన బండారి మాధవి మద్దిలేటి అనే దళిత రైతులు, 5 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను సాగు చేసుకున్నారు. (ఎండాకాలం పంట) చేతికొచ్చిన పంటను కొందరు దుండగులు ఈ యొక్క దళిత రైతు పైన వ్యక్తిగత కక్షలతో రాజకీయ కక్షలతో గత నాలుగు రోజుల కిందట ఐదు ఎకరాల చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను అంటు పెడితేఅది అంటుకున్న సమయంలో వర్షం పడటంతో అది కాస్త అరఎకరం పంట కాలిపోయింది. తదనంతరం వారు వెంటనే మొక్కజొన్న మిషన్ తీసుకొచ్చి మిగతా పంటను కోసి ధాన్యాన్ని ఇంటికి చేరవేర్చుకున్నారు.మళ్ళీ నిన్న పొలంలో మొక్కజొన్న కంకులు కింద పడిపోయిన వాటిని కూలి మనుషులను పెట్టి ఏరి పించారు అవి 7 ట్రాక్టర్ల కంకులు అయ్యాయి. ఆ యొక్క కంకులను అదే పొలంలో రాసిగా పోసి కవర్లు కప్పి మిషన్ వచ్చినాక పట్టించుకుందామని బండారు వెల్టూర్ మద్దిలేటి ఇంటికి వచ్చాడు. రాత్రి ఎవరో మానవత్వం లేని వ్యక్తి మచ్చు తెచ్చే విధంగా జాలీ దయ గుణం లేకుండ ఆ యొక్క ఏడు ట్రాక్టర్ల మొక్కజొన్న కంకులను నిప్పిపెట్టి అగ్గిపాలు చేశారు.ఆ రైతుకు గవర్నమెంట్ తరుపునుంచి నష్ట పరిహారం అందించాలని కొప్పునూరు గ్రామ రైతు కమిటీ , గ్రామ ప్రజలు కోరుతున్నారు.

### పదవ తరగతి ప్రతిభావంతులకు ఉచిత ఆన్లైన్ సేవలు.

### మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్.



చిన్నంబావి మండల పరిధిలోనీ పదవ తరగతి ఫలితాలలో దగడపల్లి గ్రామానికి చెందిన హాకింకారి అన్వేష్ మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల విద్యార్థి, మండల టాపర్ (549) గా నిలిచారు. హకీంకారి అన్వేష్ కు మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాసర ఐఐటీ, ఇంటర్ అడ్మిషన్ కొరకు పూర్తి ఉచితంగా ఆన్లైన్ సేవలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీ శ్రేయోభిలాషి ఫౌండేషన్ డైరెక్టర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, దినేష్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా గత 12 సంవత్సరాలుగా ఉచిత ఆన్లైన్ సేవ కొనసాగుతుందని,మండల పరిధి లోని పదవ తరగతి లో ఆయా పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన వారు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.